క్లుప్తంగా

పథకాల నిలుపుదల చేయడం దుర్మార్గం

చీరాల టౌన్: రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాల అభ్యున్నతికి అంకుఠిత దీక్షతో పనిచేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక సుస్థిరత కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పథకాలను అమలు చేస్తుంటే ఓర్వలేని చంద్రబాబు ఆ పథకాలను నిలుపుదల చేయించడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే కే ఆదెన్న విమర్శించారు. ఎన్నికల నోటిఫికేషన్‌తో సంబంధం లేకుండా 70 రోజుల క్రితం సీఎం జగన్ పేదల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం కేటాయించి నిధులను ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు ఆపేయించడం నీచమైన చర్యమన్నారు. చంద్రబాబుకు మే 13న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పడానికి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలు, ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. అవ్వాతాతలు, వితంతువు, దివ్యాంగుల పింఛన్లు ఇంటింటికి పంపిణీ చేయకుండా అడ్డుకున్న టీడీపీ మళ్లీ సంక్షేమ పథకాలను అడ్డుకోవడం గర్హనీయమని, చంద్రబాబు అండ్‌కోకు పేదల ఉసురు తగులుతుందని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన బల్లికురవ ఎస్సీ కాలనీ వాసులు

బల్లికురవ: కుల, మత, పార్టీలకు అతీతంగా అందిస్తున్న వైఎస్సార్ సీపీ సంక్షేమ పాలనకు ఆకర్షితులై గ్రామాల వారీగా టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నారు. ఆపార్టీ బల్లికురవ మండల ఇన్‌చార్జి బీ. బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో బల్లికురవ ఎస్సీ కాలనికి చెందిన 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరగా వీరందరికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో తంగిరాల తిరుపాలు, కృష్ణప్రసాద్, మరియబాబు, అశోక్, మహేంద్ర, కందుల మరియదాసు, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, ప్రత్తిపాటి కిరణ్‌కుమార్, కుంచపు రాఘవరావు, తదితరులు ఉన్నారు.

గ్రూప్-2 మెయిన్స్ స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందుకుంటున్న శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు

చీరాల రూరల్: స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజిలో గ్రూప్-2 మెయిన్స్‌కు శిక్షణ తీసుకుంటున్న 40 మంది అభ్యర్థులకు బుధవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు మాట్లాడారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం వారి అభివృద్ధిని కాంక్షిస్తూ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ఎంతో ఖర్చుతో స్టడీ మెటీరియల్ పంపించారని చెప్పారు. అభ్యర్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యా సాగర్‌రావు, రిటైర్డు లైబ్రరియన్ పుల్లగుర జయశీలరావు, రమేష్‌బాబు, మంజుల, పార్వతి, సుమ, ఎన్. బాబురావు, చిన్నపాప, కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

చీరాల టౌన్: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని టూటౌన్ సీఐ జి.సోమశేఖర్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం టూటౌన్ పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలతో కొత్తపేట, ప్రసాద్‌నగరం, బైపాస్ జంక్షన్, మూడురోడ్ల సెంటర్, తదితర ప్రాంతాల్లో కవాతు నిర్వహించి విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా సీఐ సోమశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పారా మిలటరీ బలగాలతో ఎన్నికల సందర్భంగా వాహనాలలో నగదు, మద్యం వంటివి అక్రమంగా తరలించకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల్లో రాకపోకలు సాగించే వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నగదు తీసుకెళ్లే వారు అందుకు సంబంధించిన సరైన పత్రాలు వెంట తీసుకెళ్లాలని పోలీసులు సూచించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో శాంతి, భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై, అసాంఘీక కార్యక్రమాలు నిర్వహించేవారిపై, ఎన్నికలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సోమశేఖర్ హెచ్చరించారు.

చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలి

- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి
- ఎన్నికల ప్రచారంలో కరణం కుటుంబ సభ్యులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి



చీరపై చేనేత అద్దకంతో చిత్రం వేస్తున్న కరణం గీత

వేటపాలెం/చీరాల టౌన్ : నవరత్నాల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. బుధవారం మండలం పరిధిలోని అక్కాయిపాలెం పంచాయతీ రామాపురం మత్స్యకార గ్రామం, కోటేశ్వరరావు కాలనీ, అబ్దుల్‌కలాం కాలనీ, వేటపాలెం ముస్లిం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్నికల ప్రారం చేశారు. ముందుగా రామాపురం గ్రామంలో ర్యాలీగా ప్రజలకు అభివాదం చేస్తూ ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ముందుకు సాగారు. అయన వెంట పార్టీ నాయకులు, పార్టీ శేణులు భారీ ఎత్తున అనుసరించారు. ప్రతి వీధిలో పూలు జల్లుతూ ఎమ్మెల్యేకి బ్రహ్మరథం పట్టారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, సీతామహాలక్ష్మీ, షేక్ ఖజ్జీ, కంచి సాంబిరెడ్డి, పి శ్రీనివాసరెడ్డి, కట్టా జార్జీ శ్యామేలు, రామాపురం పెద్దకాపులు సున్నపు సుబ్బారావు, ఆవుల శ్రీను, చింతంగారి రాము, వాయిల సర్దార్, ఆవుల ఏడుకొండలు, పొన్నపూడి పెద్ద మస్తాన్, పాల్గొన్నారు.

వెంకటేష్ గెలుపు.. చీరాల అభివృద్ధికి మలుపు..

నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశాం.. కావునా మీరందరూ కరణం వెంకటేష్ కుటుంబానికి అండగా ఉండాలని చీరాల వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, సోదరి శాంతిప్రియ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఈపురుపాలెం, కొత్తపేట పంచాయతీ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించి ఈ ప్రభుత్వంలో పేద కుటుంబాలకు జరిగి మేలు, అభివృద్ధిని గురించి వివరించారు. రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి పథకాన్ని మహిళల పేరుమీదే అందించారన్నారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం సీఎం జగన్ కృషి అమోఘమన్నారు. జగనన్న చేయూత, ఆసరా పథకాల ద్వారా మహిళల్లో పెనుమార్పులు వచ్చాయని, అందుకు వారి కుటుంబ బాగుపడిన తీరే నిదర్శనమని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికల్లో చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్‌ను, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కాలని వారు కోరారు. ప్రచార కార్యక్రమంలో గోలి ఆనందరావు, బిట్రా శ్రీను, సుధాకర్, మహిళా విభాగం అధ్యక్షురాలు గోలి స్వాతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న గీత, నాయకులు



కొత్తపేటలో ఇంటింటి ప్రచారంలో కరణం గీత



హాజరైన మత్స్యకారులు



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న శాంతిప్రియ

చదువుతో పాటు ఆధ్యాత్మికత అవసరం



మాట్లాడుతున్న చర్చి చైర్మన్ అశోక్ కుమార్

చీరాల రూరల్: చిన్నారులకు చదువుతో పాటు ఆధ్యాత్మికతను అందించినట్లయితే మంచి పౌరులుగా ఎదుగుతారని రెవరెండ్ కొమ్మిన జోసఫ్ కేరి, రెవరెండ్ పిల్లి దేవదాసులు పేర్కొన్నారు. స్థానిక సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చిలో సండేస్కూలు ఆధ్వర్యంలో గత 10 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి బైబిల్ పాఠశాల తరగతులు బుధవారం రాత్రితో ఎంతో భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ముందుగా చర్చి పాస్టర్లు రెవరెండ్ కొమ్మిన జోసఫ్ కేరి, అడిషనల్ పాస్టర్ పిల్లి దేవదాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు పదిరోజులు పాటు బైబిల్ గ్రంథంలో నేర్పించిన అంశాలపై విజేతలుగా నిలిచిన చిన్నారులకు ముఖ్య అతిథులు చేతులు మీదుగా బహుమతులు, జ్ఞాపికలను అందించారు. బోధించాలని సూచించారు. కార్యక్రమంలో ర్చి చైర్మన్ దేటా అశోక్ కుమార్, వైద్యులు డాక్టర్ ఇస్తర్ల బాబురావు, డాక్టర్ పూర్వి శ్రీకాంత్, అగాపే ఆస్పత్రి, వజ్ర ఆస్పత్రి వైద్యులు, కార్యక్రమంలో చర్చి చైర్మన్ దేటా అశోక్ కుమార్, ట్రెజరర్ పేర్లి ఆనంద్ కుమార్, వీబీఎస్ డైరెక్టర్, సూపరింటెండెంట్, బీవీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌లో 218 మంది వినియోగం



ఎన్నికల బృందంతో ఏఈఆర్వో, మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి

చీరాల టౌన్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గత రెండు రోజుల నుంచి ఇంటి నుంచే ఓటు హక్కుకు మంజూరైన 225 మంది ఓటర్లలో మొదటి రోజు 103 మంది, రెండో రోజు 113 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నియోజకవర్గంలో 225 మందికి హోం ఓటింగ్ మంజూరు చేశామన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న హోం ఓటింగ్‌ను మున్సిపల్ కమిషనర్ కె.చక్రవర్తి, ఏఈఆర్వో పి.చక్రవర్తిలు పరిశీలించారు. నియోజకవర్గంలో హోం ఓటింగ్‌కు ప్రత్యేకంగా ఆరు బృందాలను ఏర్పాటు చేశామని ఆర్వో తెలిపారు.

నేడు మార్టూరులో యడం బాలాజీ పర్యటన

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో నేడు పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ పఠాన్ కాలేషావలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు స్థానిక తూర్పు బజారు సమీపంలోని విఘ్నేశ్వర ఆలయం నుంచి బయలుదేరి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తారని, మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

జగనన్నతోనే మహిళలకు చేయూత

- ప్రచారంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు

కారంచేడు/చినగంజాం/యద్దనపూడి/మార్టూరు: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో మహిళలు ఆర్థికంగా నిలద్కొకున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికీ అవసరమైన అన్ని రకాల సంక్షేమ పథకాలు తలుపు తట్టి వచ్చాయని పార్టీ మండల కన్వీనర్ దండా చౌదరిబాబు అన్నారు. మండలంలోని తిమిడెదపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న కోసం సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ ఆయన ఇప్పటివరకు అందించిన సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయి, రాబోవు ప్రభుత్వ పాలనలో ఎలాంటి సంక్షేమ పథకాలు అందుతాయనే విషయాలను వివరించారు. మండలంలోని కేశవరప్పాడు గ్రామంలో సీనియర్ నాయకులు గోగినేని సతీష్‌బాబు ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చిరుమల రాంబాబు, పుట్టగంటి నందీశ్వరరావు, చిరుమల జగదీష్, గృహ సారథులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

- కారంచేడు వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కారంచేడు చినఉప్పరపాలెం, పెదఉప్పరపాలెం, బోయపాలెం, చెరువుకట్ట ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై మీ ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా యడం బాలాజీలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తేళ్ల చింపిరమ్మ, పత్తిపాటి శివన్నారాయణ, ముతకన రాజేష్, నంగలం పిచ్చియ్య, ఊటుకూరి రమేష్, నూర్‌బాషా మీరయ్య, మైలా నారాయణ, దగ్గుబాటి రామన్న, గొట్టిపాటి పున్నయ్య, పాదర్తి వెంకటరత్నం, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ సతీమణి పర్చూరు మండలంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని బోడవాడ, మందగుంట, చిననందిపాడు, అడుసుమల్లి, భూషాయపాలెం, గొల్లపూడి గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్చూరులో కోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.
- చినగంజాం పంచాయతీలో ఎస్సీసెల్ మండల కన్వీనర్ పాదర్తి ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ నగర్‌లోని అన్ని వీధుల్లో తిరుగుతూ గడపగడపకు ఈవీఎం మిషన్ మోడల్‌ను ఓటర్లకు చూపుతూ 3 వ నెంబర్‌పై బటన్ నొక్కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎన్ పద్మప్రియ సుబ్బారెడ్డి, ఆమంచి వెంకట సుబ్బారావు, నూనె వెంకటేశ్వర్లు, కరిముల్లా, ఏ శ్రీనివాసరెడ్డి, బాజీ, షాహిదా, దానియేలు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో కొఠారు రోడ్, హైస్కూల్ రోడ్, మాయబజార్, స్టేషన్ రోడ్, మార్కెట్ సెంటర్ తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అల్లడి శ్యాంబాబు, టీ తిరుపతి రావు,తిమోతి, సుకుమార్, ఇసూబ్, సుభాని బాబు,ఎం బాబురావు, హేమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాజుబంగారుపాలెం పంచాయతీలో గ్రామ కన్వీనర్ కుక్కల వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కుక్కల వెంకటేశ్వర్లు రెడ్డి, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మార్టూరు మండలం జొన్నతాళిలో అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ సోదరి ఎం లక్ష్మి పాల్గొని ప్రచారం చేశారు. స్థానిక అంబేడ్కర్ నగర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దుగ్గసాని నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రోజి రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి, శివరాత్రి రామాంజనేయులు స్థానికులు పాల్గొన్నారు. ఎస్సీ సెల్ కన్వీనర్ అట్లూరి సుకందరావు, రాజుపాలెంలో వేల్పుల పోలురాజు, ఆనంగి సత్యనారాయణ, తిరుపతి వెంకట విష్ణు పాల్గొన్నారు
- యద్దనపూడి గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు రావూరి వేణుబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గడ్డం హనుమతరావు, నల్లపానేని లక్ష్మయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న బాలాజీ సతీమణి హరిత



జొన్నతాళిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న యడం లక్ష్మి



పర్చూరులో ఓటర్లకు మేనిఫెస్టో కరపత్రం పంపిణీ చేస్తున్న నాయకులు



చినగంజాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బ్రహ్మానందరెడ్డి, తదితరులు



తిమిడెదపాడులో ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ కన్వీనర్ దండా చౌదరిబాబు



మార్టూరు అంబేద్కర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అద్దంకిలో హనిమిరెడ్డి విజయం తథ్యం



అద్దంకిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి



పంగులూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

- జోరుగా ఎన్నికల ప్రచారం
- ఇంటింటికి తిరుగుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

అద్దంకి రూరల్/బల్లికురవ/జే.పంగులూరు: సార్వత్రి ఎన్నికల సమీపిస్తున్న కొద్ది నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం ఉపందుకుంది. పంగులూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ జెండా చేతపట్టుకొని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాని అభ్యర్థించారు. నియోజకవర్గ నుంచి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపంచాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు రావూరి శ్రీను, రాయిణి వెంకట సుబ్బారావు, ముప్పనేని శ్రీను, నాగబోయిన తిరపతయ్య, రావూరి శ్రీనివాసరావు, కాశీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

- అద్దంకి మండలంలోని జార్లపాలెం, పంగులూరు మండలం బూదవాడ గ్రామాల్లో హనిమిరెడ్డి సోదరి రాజ్యలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతిగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల, స్థానిక నాయకులు, ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జ శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ ఇస్తర్ల మార్తమ్మ, ఉప సర్పంచ్ గాదే బ్రహ్మారెడ్డి, సొసైటీ అధ్యక్షులు పులికండం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మీ, మేనల్లుడు త్రివేణ్‌కుమార్‌రెడ్డి బల్లికురవ మండలంలోని వల్లాపల్లి గ్రామంలో ఆదిలక్ష్మీ, ఎస్ఎల్ గుడిపాడు పంచాయతీలోని సిపాయి కాలని, సుజాత నగర్ కాలనీలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. చిన హనిమిరెడ్డికి, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌కు రెండు సార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్‌నొక్కి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో వల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ మందా మోహన్‌రావు, ఉపసర్పంచ్ షేక్ బడే, డీలర్ షేక్ అబ్దుల్లా, గొట్టిపాటి వెంకటరావు, ఎస్ఎల్ గుడిపాడులో సర్పంచ్ పసల అంజలీ నాగేశ్వరరావు, ఎంపీటీసీ రావులపల్లి వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



బూదవాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాజ్యలక్ష్మి



బల్లికురవ: ఎస్ఎన్ కాలనీలో ప్రచారం చేస్తున్న త్రివేణ్ కుమార్‌రెడ్డి

అంతిమ విజయం వైఎస్సార్ సీపీదే



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ డీసీఎంస్ చైర్మన్ రావిరామనాథంబాబు

మార్టూరు: ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అడ్డుకున్నంత మాత్రాన జగనన్న మరోసారి సీఎం కాకుండా ఏ శక్తులూ ఆపలేవని మాజీ డీసీఎంస్ చైర్మన్ రావిరామనాథంబాబు అన్నారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో బుధవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలుతో జాతీయ స్థాయిలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చిన సీఎం జగన్‌ను మళ్లీ గెలిపిస్తే అవే పథకాలు మరో ఐదేళ్లపాటు కొనసాగుతాయన్నారు. అలవికాని హామీలతో ఆచరణకు సాధ్యం కాని మేనిఫెస్టోతో 2014లో ఇదే మూడు పార్టీల కూటమి అధికారం చేపట్టాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన విషయాన్ని ప్రజలు మరువరాదని ఆయన గుర్తు చేశారు. అదే విధమైన బూటకపు మేనిఫెస్టోతో ప్రజలను మరోసారి వంచించడానికి బయలుదేరిన కిచిడీ పార్టీలను ప్రజలు ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీ జరుగనున్న ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థిగా యడం బాలాజీ, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేషలను సీలింగ్ ఫ్యాను గర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఉప్పలపాటి తిరుపతిరాజు, ఎమ్పిటిసి కోళ్ళపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర డైరెక్టరు యద్దనపూడి హరిప్రసాదు, ఓబుల శెట్టి రమేష్, మాకినేని సుబ్బారావు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగం

పర్చూరు (చినగంజాం): పోస్టల్ బ్యాలెట్ ద్వారా పోలీసులు, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి 7,8 తేదీల్లో ఎన్నికల కమీషన్ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించామని రిటర్నింగ్ అధికారి జీ రవీందర్ తెలిపారు. అయితే ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 9వ తేదీ కూడా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం పర్చూరు తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.